అంగన్వాడీల సమ్మెబాట

- నిరవధిక సమ్మెతో మూతపడిన కేంద్రాలు
- ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ధర్నా
- సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం
- స్పష్టం చేసిన అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్
- సమ్మెకు కార్మిక, ప్రజా, ఉద్యోగసంఘాలు, టిడిపి, సిపిఎం మద్దతు

ప్రజాశక్తి - శ్రీకాకుళం యంత్రాంగం

కనీస వేతనం రూ.26 వేలు, గ్రాట్యుటీ అమలు తదితర సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు ఆధ్వర్యాన అంగన్వాడీలు సమ్మెబాట పట్టారు. జిల్లావ్యాప్తంగా 2,704 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, 2,624 మంది హెల్పర్లు, మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లోని 585 మంది కార్యకర్తలు మంగళవారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. దీంతో జిల్లాలోని 6,180 అంగన్వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. సమ్మెలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సమ్మెకు పలు కార్మిక, ప్రజా, ఉద్యోగసంఘాలతో పాటు తెలుగుదేశం పార్టీ, సిపిఎం మద్దతు తెలిపాయి.

సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె

సమస్యలు పరిష్కరించే వరకు నిరధిక సమ్మె కొనసాగిస్తామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.కళ్యాణి, డి.సుధ, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సిహెచ్.అమ్మన్నాయుడు పి.తేజేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రాజెక్టు కార్యాలయాల వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా మొండిగా వ్యవహరించడం వల్లే సమ్మెబాట పట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గర్భిణులు, బాలింతలు, ఆరేళ్ల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు అనేక సేవలందిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చెల్లించడం లేదన్నారు. నిత్యావసర ధరలు పెరుగుతున్నా, వేతనాలు మాత్రం పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. తెలంగాణ కంటే రూ.వెయ్యి ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామీ నెర్చవేర్చలేదని విమర్శించారు. అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని గతేడాది సుప్రీంకోర్టు తీర్పునిచ్చినా, రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు. రిటైర్డ్ అయిన సందర్భంలో నామినల్ మొత్తం ఇవ్వడం వల్ల ఒంటరి మహిళలు, కుటుంబ ఆదరణ లేని వాళ్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 48 ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్వాడీలు సర్వీసులో చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయడం లేదని చెప్పారు. సమస్యలపై అంగన్వాడీలు దశల వారీగా అనేక ఆందోళనలు చేపట్టారని, అధికారులతో చర్చలు జరిగినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. దీంతో నిరవధిక సమ్మెకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. మినీ సెంటర్లను తక్షణమే మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.ఐదు లక్షలకు పెంచాలని, పెన్షన్ ఇవ్వాలని కోరారు. హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యాన్ని అరికట్టాలన్నారు. రిటైర్మెంట్ వయసును 62 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలని, గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు.

కొత్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న అంగన్వాడీలు

శ్రీకాకుళం నగరంలోని సిడిపిఒ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె శిబిరాన్ని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్, ఐద్వా జిల్లా నాయకులు ఎ.లక్ష్మి, శ్రీదేవి పాణిగ్రాహి, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎం.గోవర్ధనరావు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ఎం.ఆదినారాయణమూర్తి తదితరులు సందర్శించి సమ్మెకు మద్దతు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు ఎం.వెంకటేష్, టి.వెంకన్న యాదవ్ తదితరులు సమ్మె శిబిరాన్ని సందర్శించి తమ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.కళ్యాణి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, అర్బన్ ప్రాజెక్టు నాయకులు కె.ప్రమీల, టి.రాజేశ్వరి, బి.సరస్వతిదేవి తదితరులు పాల్గొన్నారు.

గార ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జల్లు కాంచన, పి.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సింహాచలం, సిఐటియు నాయకులు ఎ.మహాలక్ష్మి తదితరులు సంఘీభావం తెలిపారు.

ఆమదాలవలసలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మె శిబిరాన్ని సిఐటియు సీనియర్ నాయకులు భవిరి కృష్ణమూర్తి ప్రారంభించారు. పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్ధనరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేటలోని ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా నాయకులు కె.నాగమణి ప్రారంభించారు. ఎచ్చెర్ల ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని సిఐటియు నాయకులు ఎన్.వి రమణ ప్రారంభించారు.

రణస్థలంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, అంగన్వాడీ యూనియన్ నాయకులు కె.సుజాత, బి.అప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు ప్రాజెక్టు కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు రజని, కె.లక్ష్మి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : సమ్మెకు మద్దతు తెలుపుతున్న టిడిపి, ప్రజాసంఘాల నాయకులు

పలాస ప్రాజెక్టు కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు కన్వీనర్ సునీత, ఆర్.అప్పలనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి ప్రాజెక్టు కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నంబూరు షణ్ముఖరావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఆర్.ఆదిలక్ష్మి, బి.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పొందూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, మండల అధ్యక్షులు బి.జ్యోతిలక్ష్మి, అంగన్వాడీ యూనియన్ సెక్టార్ నాయకులు కె.నాగరత్నం, కె.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.లక్ష్మీనారాయణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు హైమావతి, విజయలక్ష్మి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

బూర్జ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం తహశీల్దార్ రమణారావుకు వినతిపత్రం అందజేశారు. సమ్మెకు విఆర్ఎల సంఘ అధ్యక్షులు త్రినాథ్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు సత్యనారాయణ, మండల అధ్యక్షులు రాజు, రాజారావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, రాధిక, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు

కోటబొమ్మాళి ప్రాజెక్టు కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.సుధ, సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు ఓటమి భయం

- నాయకులను మార్చినా ప్రజలు నమ్మరు
- టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పుల వల్ల ఆయనకు ఓటమి భయం పట్టుకుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాలుగున్నరేళ్లలో జగన్ ఎన్ని తప్పులు చేసినా భరించి జపం చేసిన నాయకులంతా ఇప్పుడు ఎదురుతిరుగుతున్నారని చెప్పారు. తిరుగుబాటు నుంచి ప్రజలను మళ్లించడానికి అభ్యర్థులను మారుస్తున్నట్లు నాటకానికి తెరతీశారని తెలిపారు. జగన్ ప్రకటించిన 11 మంది వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీల్లో ఒక్కరూ గెలిచే పరిస్థితి లేదన్నారు. నాయకులను మార్చినంత మాత్రాన జగన్ రాత మారదని, ఆయన పాపం పండిందని వ్యాఖ్యానించారు.

జగన్ అవినీతి, అక్రమాల గుట్టు ఇప్పటికే ప్రజలకు అర్థమైందని, వచ్చే ఎన్నికల్లో ఆయన్ను ఇంటికి పంపడం గ్యారంటీ అన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున మద్యం, ఇసుక స్కామ్‌లకు పాల్పడిన జగన్‌ను ప్రజలు మార్చడం ఖాయమన్నారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజల భవిష్యత్‌కు గ్యారంటీ ఇచ్చే పరిస్థితి వైసిపికి లేదని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో నాటకాలు ఆడిన వైసిపి ప్రభుత్వం, ఇప్పటికైనా రాష్ట్ర రాజధాని ఎక్కడుందో ప్రజలకు చెప్పాలన్నారు. ప్రజలు ప్రశ్నించిన ప్రతిసారీ విశాఖ రాజధానిగా చూపించి రూ.లక్షల కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని ఆరోపించారు. రెల్ల మోచేతి నీళ్ల కోసం మంత్రులు ఎదురుచూసే దుస్థితి ఉత్తరాంధ్రలో నెలకొందన్నారు. జగన్ ఎన్ని నాటకాలు ఆడినా వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

సిఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

ఎస్‌పి జి.ఆర్ రాధిక

ప్రజాశక్తి - పలాస, కంచిలి

ఈనెల 14న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్‌పి జి.ఆర్ రాధిక వెల్లడించారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌తో కలిసి పలాస, కంచిలి మండలాల్లో సిఎం పర్యటన రూట్ మ్యాప్, బందోబస్తు ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. భద్రతాపరమైన ముందస్తు ఏర్పాట్లపై అడ్వాన్స్ సెక్యూరిటీ లైసెన్, కాన్వాయ్‌ను హెలీప్యాడ్, సభావేదిక వద్ద నిర్వహించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. సిఎం రోడ్ షో ఉన్నందున కాశీబుగ్గ సాయిబాబా మందిరం ప్రాంతంలోని స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని జెసి నవీన్ మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్‌ను ఆదేశించారు.

సిఎం వాహనం బహిరంగ సభ లోపలకు వచ్చేందుకు ర్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. పలు అంశాలకు సంబంధించి అధికారులకు సూచనలు చేశారు. ఎస్‌పి రాధిక మాట్లాడుతూ జాతీయ రహదారితో పాటు పరిసర ప్రాంతాల్లో సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రారంభం నుంచి తిరుగు ప్రయాణం వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. పలు శాఖల అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కార్యక్రమంలో పలాస ఆర్‌డిఒ భరత్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్ సుధాకర్, డిఇఒ కె.వెంకటేశ్వరరావు, కాశీబుగ్గ డిఎస్‌పి నాగేశ్వర్ రెడ్డి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంచిలి : వాటర్ పంపుహౌస్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్‌పి, జెసి



ఎపిసికి నోటీసు అందజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

20 నుంచి సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె

ఎపిసికి సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

సమగ్ర శిక్ష అభియాన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఈనెల 20వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు సిఆర్‌ఎంటి యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.టి నాయుడు, బి.గిరిధర్ తెలిపారు. జెఎసి ఆధ్వర్యాన సమగ్ర శిక్ష కార్యాలయంలో ఎపిసి రోణంకి జయప్రకాష్‌ను మంగళవారం కలిసి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రావాల్సిన జీతాల బకాయిలు సకాలంలో చెల్లించి క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సమ్మె చేయనున్నట్లు చప్పారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదన్నారు. ఉద్యోగులందరికీ మినిమం టైం స్కేల్‌ను అమలు చేసి, వెంటనే వేతనాలు పెంచాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్రమం తప్పకుండా ప్రతినెలా ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే వేతనాలు చెల్లించాలని కోరారు. సమ్మె నోటీసు అందజేసిన వారిలో జెఎసి నాయకులు ఎంఐఎస్ యూనియన్ అధ్యక్షులు పైడి మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ యూనియన్ అధ్యక్షులు రాము, ఉషారాణి, ఐఆర్‌టి నాయకులు భానుప్రకాష్, అకౌంటెంట్ యూనియన్ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - పలాస, నరసన్నపేట

ఈనెల 14న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ కోరారు. పలాసలోని రైల్వే క్రీడా మైదానంలో మంత్రి అప్పలరాజు మంగళవారం విలేకరులతో మాట్లాడగా, కృష్ణదాస్ ఒక ప్రకటనను విడుదల చేశారు. కంచిలి మండలం మకరాంపురంలో వైఎస్సార్ సుజలధార ఉద్దానం మంచినీటి ప్రాజెక్టుని, పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను సిఎం జగన్ ప్రారంభిస్తారని తెలిపారు. అక్కడే 60 ఎకరాల్లో నిర్మించనున్న ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన చేస్తారని చెప్పారు. ఉద్దాన ప్రాంతంలో కిడ్నీ వ్యాధితో బాధపడడం, మృత్యువాత పడుతుండడంతో ఈ ప్రాంతంలో కిడ్నీ ఆస్పత్రి, పరిశోధనా కేంద్రానికి ముఖ్యమంత్రి జగన్ నాలుగేళ్ల కిందట శంకుస్థాపన చేసి, ఆయన చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారని చెప్పారు. ఉద్దాన ప్రాంతాన్ని గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశామన్నారు. పాదయాత్రలో ఈ ప్రాంతవాసుల కష్టాలను తెలుసుకున్న జగన్, కిడ్నీ వ్యాధి నివారణకు రూ.700 కోట్ల వ్యయంతో ఇంటింటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించేందుకు వైఎస్సార్ సుజలధార మంచినీటి ప్రాజెక్టును నిర్మించారని తెలిపారు. పలాస నియోజకవర్గంలో రెండు పిహెచ్‌సిలు, మూడు అర్బన్ హెల్త్ సెంటర్లు, నాలుగు జూనియర్ కళాశాలలు, పలాసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశారని వివరించారు. గత ప్రభుత్వాల హయాంలో నిలిచిపోయిన రైల్వే వంతెన, ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులు నేడు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. తిత్లీ తుపాను పరిహారం రెట్టింపు సాయం అందించామన్నారు. మత్స్యకారుల కోసం నువ్వులరేవు, మంచినీళ్లపేట మధ్యలో హార్బర్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మూలపేట పోర్టును మంజూరు చేయడమే కాక పనులు శరవేగంగా చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం పలాస మున్సిపల్ కార్యాలయం, మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రయివేటు స్కూళ్ల ఉపాధ్యాయులు, రియల్ ఎస్టేట్, వ్యాపారసంఘాల నాయకులతో మంత్రి సమావేశమయ్యారు. సిఎంకు ఘన స్వాగతం పలికేందుకు తరలిరావాలని కోరారు. సమావేశంలో కళింగ, కళింగ వైశ్య కార్పొరేషన్ల చైర్మన్లు పేరాడ తిలక్, అంధవరపు సూరిబాబు, మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు, జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ ప్రతినిధి పి.శ్రీనివాసరావు, వైసిపి నాయకులు హనుమంతు వెంకటరావు, ఎఎంసి చైర్మన్ పి.వి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

దళారులను నమ్మి మోసపోవద్దు

ఆమదాలవలస : ధాన్యం విక్రయాల్లో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కొరపాం గ్రామ సచివాలయం వద్ద కృష్ణాపురం ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు నిబంధనల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి ధాన్యం గింజకు మద్దతు ధర చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రైతు భరోసా కేంద్రాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. రైతులు రైతుభరోసా కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి సోమరాజు జగన్నాథం, పిఎసిఎస్ సిఇఒ గంగు వెంకటరమణ, వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్ దువ్వాడ అమర్‌నాథ్, సర్పంచ్‌లు ఎన్ని రామచంద్రరావు, మెట్ట ఆనందరావు, పిఎసిఎస్ సభ్యులు ఎన్.కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

మార్పు తప్పదా..?

- జిల్లాలోనూ వైసిపికి కొత్త ఇన్‌ఛార్జీల నియామకం!
- ఎచ్చెర్ల, పాతపట్నం, ఆమదాలవలసలో కొత్త వారికి అవకాశం
- అభ్యర్థుల మార్పుపై జోరుగా ప్రచారం
- సిట్టింగ్‌ల్లో కలవరం

తెలంగాణ ఎన్నికల ఫలితాల సెగ జిల్లాలో పలువురు ఎమ్మెల్యేలకు తగిలేలా ఉంది. అభ్యర్థులు మార్చిన చోట అక్కడి బిఆర్ఎస్ పార్టీ ఫలితాలు సాధించడంతో, ఇక్కడ వైసిపి అదే ఫార్ములాను ప్రయోగిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటివరకు తమ సీటుకు ఎటువంటి ఢోకా లేదని భావించి తమ పని తాము చేసుకుపోతున్న ఎమ్మెల్యేలకు అధిష్టానం తీసుకుంటున్న నిర్ణయాలతో కలవరపాటుకు గురవుతున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 11 చోట్ల కొత్త వారిని నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోవడంతో, జిల్లాలో ఏయే స్థానాల్లో మార్పులు ఉంటాయోనన్న ఆందోళన అభ్యర్థుల్లో నెలకొంది. జిల్లాలో ప్రధానంగా ఎచ్చెర్ల, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లో కొత్తవారికి అవకాశం కల్పిస్తారన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి మళ్లీ అధికారంలోకి రావాలని భావిస్తున్న వైసిపి ఆ దిశగా కసరత్తు మొదలుపెట్టింది. అభ్యర్థుల పనితీరు, ప్రజల్లో సానుకూలత వంటి అంశాలపై ఐ-ప్యాక్, ఇతర సంస్థలు చేపట్టిన సర్వేల్లో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్న వారిని మార్చాలని భావిస్తోంది. నియోజకవర్గాల్లో మీ పని మీరు చేసుకోండి అంటూ భరోసానిచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, అకస్మాత్తుగా రాష్ట్రంలో పలువురు సిట్టింగ్ అభ్యర్థులను మారుస్తున్నారు. జిల్లాలోనూ ఆ రకమైన మార్పు తప్పకపోవచ్చుమో చర్చ సాగుతోంది. జిల్లాలో ఎచ్చెర్ల, ఆమదాలవలస, పాతపట్నం నియోజకవర్గాల్లో అభ్యర్థులపై తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు ప్రభుత్వం, పార్టీ చేపట్టిన సర్వేల్లో వెల్లడైనట్లు తెలిసింది. దీంతో ఆయా స్థానాల్లో కొత్త వారికి ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగిస్తారనే ప్రచారం సాగుతోంది.

ఎచ్చెర్లకు చిన్న శ్రీను

ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మూడున్నరేళ్లుగా తీవ్ర అసమ్మతిని ఎదుర్కొంటున్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన తమకు అన్యాయం చేశారంటూ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నాయకులు తిరుగుబాటు చేశారు. జగన్ ముద్దు, కిరణ్ వద్దంటూ నినాదాలతో రోడ్డెక్కారు. కిరణ్‌కుమార్‌కు టిక్కెట్ ఇస్తే తాము పనిచేయబోమని బాహాటంగానే చెప్తున్నారు. దీంతో ఎచ్చెర్ల నియోకజకవర్గంలో నెలకొన్న పరిస్థితులను చక్కదిద్దేందుకు పార్టీ అధిష్టానం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌కు బాధ్యతలను అప్పగించింది. ఎమ్మెల్యే, అసమ్మతి నాయకుల మధ్య ఆయన కొంత సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేశారు. ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కే టిక్కెట్ ఖాయమవుతుందంటూ ప్రచారమూ సాగింది. ఇంతలోనే అభ్యర్థిని మారుస్తారనే ప్రచారం సాగడంతో నియోజకవర్గంలో చర్చనీయాంశమవుతోంది. విజయనగరం జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గానీ ఆయన కుమార్తె శృతి సప్రాసకు గానీ బాధ్యతలు అప్పగిస్తారంటూ ప్రచారం సాగుతోంది. చిన్న శ్రీనును నియమించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి.

రెడ్డి శాంతికి టిక్కెట్ కష్టమేనా?

ఎచ్చెర్ల నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులే పాతపట్నంలోనూ నెలకొన్నాయి. ఎమ్మెల్యే రెడ్డి శాంతి స్థానిక సంస్థల ఎన్నికల నుంచి తీవ్ర అసమ్మతిని ఎదుర్కొంటున్నారు. పార్టీకి పనిచేసిన నాయకులను పక్కనపెట్టడంతో, స్థానిక సంస్థల ఎన్నికల్లో రెబల్‌గా పోటీ చేసి మరీ గెలుపొందారు. ఆమె పాల్గొంటున్న పార్టీ కార్యక్రమాలకు నియోజకవర్గ ముఖ్య నాయకులు దూరంగా ఉంటున్నారు. అస్మమతి సెగ నుంచి తప్పించుకోవడానికి పలు గ్రామాల్లో పోలీసుల సాయంతో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టాల్సిన పరిస్థితి ఎదురైంది. జగన్ ముద్దు... రెడ్డి శాంతి వద్దంటూ పార్టీ శ్రేణులు రోడ్డెక్కిన ఘటనలు ఉన్నాయి. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకుని ఇక్కడా అభ్యర్థిని మార్చాలని అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. టిక్కెట్ కోసం కాపు సామాజిక తరగతి చెందిన మామిడి శ్రీకాంత్, తులసీ వరప్రసాద్, సిరిపురం తేజేశ్వరరావు పోటీ పడుతుండగా, వారిలో సిరిపురం తేజేశ్వరరావు వైపు అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

తమ్మినేనినీ తప్పిస్తారా?

ఆమదాలవలస నియోజకవర్గంలో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం తీవ్ర అసమ్మతిని ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గంలో పార్టీ మూడు గ్రూపులుగా చీలింది. తమ్మినేని సీతారాం వైఖరి నచ్చక నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోనూ అసమ్మతి నెలకొంది. తమ్మినేని పాల్గొంటున్న పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. మరోవైపు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు నిలదీస్తున్న ఘటనలూ ఉన్నాయి. పార్టీ అంతర్గత సర్వేల్లోనూ ఆయనపై వ్యతిరేకత వ్యక్తమైనట్లు తేలింది. పార్టీ అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ పదవి ఇస్తామని అధిష్టానం ప్రతిపాదించనున్నట్లు తెలిసింది. ఆమదాలవలస టిక్కెట్ ఆశిస్తున్న వారిలో ప్రధానంగా సువ్వారి గాంధీ, చింతాడ రవికుమార్ ఉన్నారు. వీరిలో చింతాడ రవికుమార్ వైపు అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT AMADALAVALASA
IA /2023 I.A 208/2023 in O.S. 119/2023

Between:- **Bandi Gurumurty.** S/o late Ramulu, aged 67 years, Hindu, Cultivation. resident of Door No.17-3-175, Patha Amadalavalasa, Amadalavalasa Municipality, Srikakulam District.
2. Bandi Satyam, (died 16-09-2023) --Rest Do--
3. Bandi Chinna Rao, S/o Gurumurty, aged 41 years, --Rest Do--
4. Bandi Sekhar, S/o Late Satyam, aged 41 years, --Rest Do--
5. Bandi Sureedu, W/o late Satyam, aged 58 years, --Rest Do--
6. Bandi Ganapathi Rao, S/o late Satyam, aged 34 years, --Rest Do--
.....Petitioners /Plaintiffs

And:
1.Gurugubelli Ramana, S/o late Surya Rao, aged 50 years, Retd. Employee in Army, resident of Kalinganagar, Amadalavalasa Municipality, Srikakulam District
2. Pedada Ramabadra Rao, S/o Janardhana Rao, aged 56 years, Hindu, resident of Kottavalasa Village. Togaram.Post, Amadalavalasa Mandal, Srikakulam District.
3.Gurugubelli Satyanarayana, S/o late Daleppadu, aged 55 years, resident of Door No.10-7-8, B. R. Nagar Colony, Amadalavalasa Municipality, Srikakulam Dist.
...Respondents/Defendants

NOTICE

It is informed that the above matter I.A 208/2023 in O.S. 119/2023 on the file of HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT AMA!ALAVALASA. Is stands posted on **28-12-2023** for appearance of defendant No.3 and you are to appear on afore said date before the HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT AMADALAVALASA **about at 10:30 AM,** in person or through pleader other wise the above matter will decide against you.

// HENCE THIS NOTICE. //

AMBATI VASUDEVA RAO
ADVOCATE,
Srikakulam, Cell No. 9292006489.

వినతిపత్రం అందజేస్తున్న ఆశావర్కర్లు

14, 15న ఆశావర్కర్ల ధర్నా

ప్రజాశక్తి- కొత్తూరు

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి ఈ నెల 14,15 తేదీల్లో కలెక్టరేట్ దగ్గర 36 గంటల ధర్నా, వంటా-వార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.జ్యోత్స్న, ఎస్.గౌరమ్మ తెలిపారు. ఈ మేరకు కురిగాం పిహెచ్‌సి వైద్యాధికారి ప్రసన్నకుమార్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతం అమలు చేయాలన్నారు. పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సెలవులు, విశ్రాంత బెనిఫిట్లు, గ్రూప్ ఇన్స్యూరెన్స్ సౌకర్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఆశావర్కర్ల నియామకాల్లో రాజకీయ జోక్యం అరికట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ అనంతరం రూ.5 లక్షలు, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. విలేజ్ క్లినిక్లు, సచివాలయాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తున్నామని తెలిపారు. అయినా అధికారుల నుంచి వేధింపులు ఎక్కువ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పద్మ, భవాని, జయలక్ష్మి, దమయంతి, కాములమ్మ, కృష్ణవేణి, రమణమ్మ పాల్గొన్నారు.

లింగ వివక్షపై అవగాహన

ప్రజాశక్తి- టెక్కలి

రంగవల్లులను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ గోవిందమ్మ

లింగ వివక్షపై విద్యార్థులకు అవగాహన అవసరమని టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబురు గోవిందమ్మ అన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో మంగళవారం ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యాన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకుని విద్యార్థులు తయారు కావాలన్నారు. బాలికల్లోని రక్తహీనతని నివారించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా ఆవరణలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాది చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బేపల సతీష్‌కుమార్, డాక్టర్ లీలాపద్మజ, సిహెచ్.కవిత, దుర్గ పాల్గొన్నారు.

ముగింపు సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- మందస

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ఈ నెల 20న విజయనగరం జిల్లాలో ముంగిపు సభ నిర్వహిస్తున్నారని, దీనిని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష కోరారు. మందస మండలం టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ గాలి కృష్ణారావు, సవర రాంబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గౌతు శిరీష

మానవ మనుగడకు నీరే జీవనాధారం

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

మానవ మనుగడకు నీరే జీవనాధారమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని చేపేనపేట, కొరపాం, సూరపునాయుడుపేట గ్రామాల్లో రూ.1.20 కోట్లు నిధులతో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ తాగునీటి కుళాయిల ఏర్పాటుకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ మనుగడకు స్వచ్ఛమైన గాలి ఎంత ముఖ్యమో, స్వచ్ఛమైన నీరూ అంతే ముఖ్యమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని గడప గడపకు జల జీవన్ మిషన్ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నీటి వనరులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న స్పీకర్ సీతారాం

గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి సోమరాజు జగన్నాథం, సర్పంచ్‌లు ఎన్ని రామచంద్రరావు, సోమరాజు తేజేశ్వరరావు, మెట్ట ఆనందరావు, నక్క కన్నబాబు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఆదర్శవంతమైన పాలన సాగుతుంది

పొందూరు: దేశంలోనే అత్యుత్తమ పాలన సాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని బురిడికంచరాంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా గడపవద్దకే పాలనను తీసుకువచ్చిన ఏకైక సిఎం జగన్ అని కొనియాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేశామని తెలిఆపరు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను పరిష్కరించాలని స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందజేసిన లబ్ధిని చదివి వినిపించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, ఎంపిపి కిల్లి ఉషారాణి, స్థానిక సర్పంచ్ ప్రతినిధి గంట్యాడ రమేష్, ఎంపిటిసి బొత్స రమణ, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, ఎఎంసి చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, వైస్ ఎంపిపి ప్రతినిధి వండాన వెంకటరావు, పిన్నింటి అప్పలనాయుడు, వాళ్ల రమణ, వండాన సాయి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం : జెండాను ఆవిష్కరిస్తున్న విజయ

జగన్‌తోనే సంక్షేమ పథకాలు సాధ్యం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు వంద శాతం వరకు అమలు చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని కొఠారిలో వై నీడ్ ఎపికి జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముందుగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలతో కూడిన పోస్టర్లను అందజేశారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, కె.మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, ఆసి పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

పొందూరు: సిఎం జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్ అన్నారు. మండలంలోని దల్లవలసలో మంగళవారం వై నీడ్స్ ఎపి జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేస్తూ ఏర్పాటు చేసిన బోర్డును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సీపాన హరిహరరావు, సర్పంచ్ ప్రతినిధి కిల్లాన రమణ, ఎంపిటిసి తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, వైసిపి మండల జెసిఎస్ బాడాన వెంకటకృష్ణారావు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : సచివాలయ వ్యవస్థ ద్వారా పేదలకు సంక్షేమ పథకాలను అందించే ఘనత సిఎం జగన్‌కే చెల్లుతుందని కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి అన్నారు. మండలంలోని పాలతలగాంలో సర్పంచ్ నక్కిట్ల అప్పన్న అధ్యక్షతన ఎపికి జగనే ఎందుకు కావాలని, పల్లెనిద్రను నిర్వహించారు. అంతకుముందు పార్టీ జెండాను

సంతబొమ్మాళి : మాట్లాడుతున్న కృపారాణి

ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ పథకాలతో ముద్రించిన పోస్టర్లను అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పాల వసంతరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు జీరు బాబూరావు, పిఎసిఎస్ డైరెక్టర్ మార్పు నాగభూషణరావు, జెసిఎస్ కన్వీనర్ మోడీ భాస్కరరెడ్డి, బుస్కల లక్ష్మయ్య, నక్కిట్ల నరేష్, చింతాడ శ్యామలరావు, కొర్రాయి ధర్మారావు, కార్యదర్శి కె.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ఆటోను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

ఎస్‌సి, ఎస్‌టిల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి- పోలాకి

రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టిల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని మబగాంల చీడివలసకు చెందిన డ్వాక్రా సంఘ సభ్యులు కోతి రాణిపోలమ్మ భర్త అసిరియ్యకి ఎస్‌సి, ఎస్‌టి ఉన్నతి లోన్ ద్వారా మంగళవారం ఆటోను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీని ద్వారా ప్రభుత్వం వడ్డీ లేకుండా రూ.3,01,190 మంజూరు చేసిందని తెలిపారు. ఈ విధంగా ఇచ్చిన రుణాల ద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి ముద్దాడ భైరాగినాయుడు, వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ కొండలరావు, ఎపిఎం జి.రాజారావు, సిసిలు, రవి, శాంతి, గోవింద పాల్గొన్నారు.

కార్డుదారుల ఆందోళన

ప్రజాశక్తి- జి.సిగడాం

గ్రామంలో రేషన్ అన్ని సరుకులు అందించినట్లు బిల్లు తీసి బియ్యం, కందిపప్పు మాత్రమే అందించారని మండలంలోని మదుపాంకు చెందిన బగోది పైడితల్లి, ఎల్.జ్యోతి, మీనా, సత్యం, చిన్నారావు ఆందోళన చేశారు. మంగళవారం గ్రామంలో రాత్రి 7 గంటల సమయంలో రేషన్ వాహనం ద్వారా వంద మందికి రేషన్ బియ్యం, కందిపప్పు అందించారు. పంచదార, గోధుమ పిండి ఇవ్వకపోవడం, బిల్లులు తీయడం చేయడంతో వాహన డ్రైవర్‌ను ప్రశ్నించారు. డీలర్ అన్ని వస్తువులు అందించినట్లు బిల్లులు తీయమని చెప్పారని సమాధానం ఇచ్చారు. దీంతో

ఆందోళన చేస్తున్న కార్డుదారులు

రేషన్ లబ్ధిదారులు ఇదేమి న్యాయమని ఆందోళన చేపట్టారు. ఈ విషయాన్ని తహశీల్దార్ పప్పల వేణుగోపాలరావు వద్ద ప్రస్తావించగా... అవకతవకలు చేస్తే రేషన్ వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ విద్య బలోపేతం

టెక్కలి : ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతానికి మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఎంఇఒలు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ప్రధానోపాధ్యాయులతో పాఠశాలల సముదాయం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సాంకేతిక విద్యావిధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తుందని అన్నారు. ఈ విధంగా చేస్తున్న చర్యల్లో భాగంగా డిజిటల్ బోధనకు సిద్ధంగా ఉండాలన్నారు. పాఠశాలలకు ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించడంలో భాగంగా విద్యార్థులను భాగస్వామ్యం చేసేవిధంగా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. టెక్కలి, సంతబొమ్మాళి, మెళియాపుట్టి ఎంఇఒలు దల్లి తులసీరావురెడ్డి, చిన్నారావు, చిన్నవాడు, అర్జునుడు, సవర దేవేంద్రరావు, మల్లారెడ్డి పద్మనాభరావు పాల్గొన్నారు.

నైజీరియాలో ఉద్దానం వాసి మృతి

వజ్రపుకొత్తూరు : మండలంలోని కొమరల్తాడకు చెందిన బత్సల తిరుపతిరావు (48) నైజీరియా దేశంలో అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు మంగళవారం తెలిపారు. నాలుగు నెలలు క్రితం నైజీరియా దేశానికి కూలి పనికోసం వలస వెళ్లాడని అన్నారు. అక్కడ అనారోగ్యానికి గురయ్యాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడని అన్నారు. ఈ విషయమై మృతుడి భార్య సరోజినికు సోమవారం రాత్రి సమాచారం వచ్చిందన్నారు. మృతునికి పిల్లలు సందీప్, కావ్య ఉన్నారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తిరుపతిరావు (ఫైల్)

అంత్యక్రియలు నిర్వహిస్తున్న బిఎస్‌ఎఫ్ సిబ్బంది

కొత్తపల్లిలో జవాన్ అంత్యక్రియలు

కోటబొమ్మాళి: మండలంలో కొత్తపల్లికి చెందిన బిఎస్‌ఎఫ్ జవాన్ దుబ్బ రామారావు రాజాస్థాన్ ఉదన్‌పూర్‌లో విధి నిర్వహణలో అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఆయన మృతదేహం మంగళవారం తెల్లవారు జామున గ్రామానికి చేరుకొంది. మృతదేహాన్ని శ్మశాన వాటికలో కుటుంబ సభ్యులు, గ్రామస్తుల మధ్య అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ముందుగా స్థానిక ఎస్‌ఐ షేక్‌మహ్మద్‌అలీ మృతదేహంపై పూలదండలు వేసి నివాళ్లర్పించారు. మృతదేహంతో వచ్చిన బిఎస్‌ఎఫ్ బెటాలియన్ సిబ్బంది, స్థానిక పోలీసులు కావాత్ నిర్వహించి అంత్యక్రియలు చేయట్టారు. మృతదేహం గ్రామానికి చేరుకోగానే బంధువుల, గ్రామస్తుల రోధనలు విన్పంటాయి.

లా ఎంట్రన్స్‌లో లోహిత్ ప్రతిభ

పొందూరు: మండలంలోని అల్మాజీపేటకు చెందిన బాడాన లోహిత్‌కు నేషనల్ లా యూనివర్సిటీ నిర్వహించిన కామన్ లా అడ్మిషన్ టెస్టు-2024లో 82.25 మార్కులు సాధించారు. ఒబిసి కేటగిరీలో 466 ర్యాంకు, ఆల్ ఇండియా క్యాటగిరిలో 3,643వ ర్యాంకును కైవసం చేసుకున్నారు. ప్రతిభను కనబరిచిన లోహిత్‌కు తల్లిదండ్రులు బాడాన హరికృష్ణ, రవణమ్మతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

లోహిత్

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాగేశ్వరరావు

నూతన పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి అదిత్య ఇనిస్టిట్యూట్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల బిఎస్‌అండ్ హెచ్ ఆంగ్ల విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నడిమింటి శైలజ పనిచేస్తున్నారు. ఆమె రచించిన ఇంగ్లీషు కమ్యూనికేషన్ స్కిల్స్ ఫర్ ఇంజినీర్స్ అనే నూతన పుస్తకాన్ని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పుస్తకం వల్ల ఇంగ్లీషులో నైపుణ్యతలు పెంపొందించుకోవాలనుకున్న బిటెక్, ఎంటెక్ ఇతర కోర్సుల విద్యార్థులకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రచయిత శైలజకు డైరెక్టర్‌తో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్‌ఐడి డాక్టర్ ఆర్.శాంతికుమార్ అభినందించారు.

వైసిపికి చరమగీతం తప్పదు

టిడిపి జిల్లా అధ్యక్షులు రవికుమార్

సరుబుజ్జిలి : రానున్న ఎన్నికల్లో వైసిపికి చరమగీతం తప్పదని టిడిపి జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి కూన రవికుమార్ అన్నారు. మండలంలోని దుబ్బులపేట, సరుబుజ్జిలి గ్రామాల్లో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటింటికీ వెళ్లి వైసిపి అరాచక పాలన ప్రజలకు వివరిస్తూ పోస్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. బిసిలకు రక్షణ చట్టం తీసుకువచ్చి వారికి అన్నివిధాలా అండగా

పోస్టర్‌ను అందజేస్తున్న రవికుమార్

నిలుస్తామని అన్నారు. ఇంటింటికీ తాగునీటి పథకం కింద కుళాయిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. గత టిడిపి పాలనకు, ప్రస్తుత వైసిపి పాలనకు తేడాను బేరీజు వేసుకోవాలన్నారు. రహదారులను, ప్రాజెక్టులను గాలికొదిలేసి సిఎం జగన్ తాడేపల్లి ప్యాలెస్‌కు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు శివ్వాల సూర్యం, మండల పార్టీ అధ్యక్షుడు అంబల్ల రాంబాబు, నందివాడ గోవిందరావు, ఎండ రామారావు, కొమనాపల్లి రవికుమార్, కూన సంజయ్, నూక కోటేశ్వరరావు, తాడేపల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

ఉద్దాన ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలి

రైతుసంఘం నాయకులు డిమాండ్

ప్రజాశక్తి- పలాస

ఉద్దాన ప్రాంతంలో జీడి, కొబ్బరి, వరి పంటలకు మద్దతు ధర ప్రకటించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, వంశధార, బహుదా నదులను అనుసంధానం చేస్తూ నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. హరిపురం మార్పు ట్రస్టు గ్రంథాలయంలో రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యాన మంగళవారం చైతన్య రైతు సంఘంమామిడి మాధవరావు అధ్యక్షతన రైతు సంఘాల సమన్వయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ జీడి పిక్కల 80 కేజీల బస్తా రూ.16 వేలు మద్దతు ధర ప్రకటించి రైతు భరోసా కేంద్రం ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొబ్బరి బోర్డు ఏర్పాటు చేసి కొనుగోలు ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. తిత్లీ తుపాను నష్టపరిహారం ఇప్పటికీ అందని ఏడు వేల మంది రైతులకు రెట్టింపు పరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కరువు, తుపానులో నష్టపోయిన ప్రాంతాలను కరువు మండలాలుగా ప్రకటించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ నెల 14న పలాసలో సిఎం జగన్ పర్యటనలో భాగంగా రైతాంగ సమస్యలను నేరుగా ఆయన దృష్టికి తీసుకెళ్లేందుకు మంత్రి అప్పలరాజు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎపి రైతు సంఘం

మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు

రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనారి మోహనరావు, జీడి రైతు సంఘం కన్వీనర్ తెప్పల అజయ్‌కుమార్, మార్పు ట్రస్టు అధ్యక్షులు డాక్టర్ మట్ట కగేశ్వరరావు, మహేంద్ర రైతు సంఘం బెస్త కామేశ్వరరావు, హేమారావు చౌదరి, హడ్డీ మాస్టారు, రైతు కులం జన్నిల వరప్రసాద్, రైతు కూలీ సంఘం కోనేరు ఆదినారాయణ, ఎపి కొబ్బరి రైతు సంఘం సాతుపల్లి కృష్ణారావు, అంబటి రామకృష్ణ, ఎంపల్ల జోగారావు, పుక్కల తాతారావు, మజ్జి బాబూరావు, వ్యవసాయ కార్మిక సంఘం దుబ్బ భాస్కరరావు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న కార్మికులు

ఆర్‌టిసి కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

ఆర్‌టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టెక్కలి డిపో కార్యదర్శి బసవల ధనుంజయరావు డిమాండ్ చేశారు. ఆర్‌టిసి డిపో ఎదురుగా మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టెక్కలి డిపోలో నెల రోజుల నుంచి గత 40 ఏళ్ల నుంచి ఎన్నడూ లేనివిధంగా పిపిసిల పేరుతో సర్వీసులను రద్దు చేశారని అన్నారు. దీంతో డ్రైవర్లకు, కండరక్లకు అన్యాయం జరుగుతుందన్నారు. తక్షణమే రద్దు చేసిన సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో డిపో అధ్యక్షులు డి.రమణమూర్తి, గ్యారేజ్ సెక్రటరీ రమేష్, చలం, కిరణ్, ప్రసాద్, జి.కె.రావు, కె.బి.రావు, ఎన్.ఎస్.రావు, ఆర్.పి.రావు, సూరిబాబు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధి మూలాలను శోధించాలి

మాట్లాడుతున్న మాధవరావు

ప్రజాశక్తి- పలాస

కిడ్నీ వ్యాధి మూలాలను శోధించాలని, కిడ్నీ పరిశోధనకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు డిమాండ్ చేశారు. ఈనెల 14న పలాసకు రానున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు జిల్లా సమస్యలపై బహిరంగ లేఖను మంగళవారం కాశీబుగ్గలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిడ్నీ ఆస్పత్రిలో శాస్త్రవేత్తలను నియమించాలన్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సెంటర్స్ కేంద్ర ప్రభుత్వం వారితో సంప్రదించి ఈ వ్యాధి నివారణకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పించి, 80 కేజీల జీడి పిక్కల బస్తాకు రూ.16 వేలు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే నేరుగా ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. వంశధారను ఇచ్ఛాపురం వరకు పొడిగించాలని, నేరేడు బ్యారేజీ వద్ద వంశధార నదీ జలాలను ఎడమ కాలువని ఇచ్ఛాపురానికి పొడిగిస్తే రెండు లక్షల ఎకరాలకు నీరు అందుతుందని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు ఉపాధ్యక్షులు బంగ్లా కుమార్, సహాయ కార్యదర్శులు పాపయ్య, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వినోద్, ఆనంద్ పాల్గొన్నారు.

26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

మాట్లాడుతున్న శ్రీరామ్మూర్తి

శ్రీకాకుళం అర్బన్ : వామపక్ష ఉద్యమాల్లో తనదైన ముద్రవేసుకుని .రైతులు, కార్మికులు, కష్టజీవులు, ఉద్యోగ, విద్యార్థి, యువజన, మహిళా, సామాన్య, మధ్యతరగతి ప్రజల సమస్యలపై నిరంతరం సిపిఐ పోరాడుతోందని పార్టీ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి తెలిపారు. ఈ నెల 26న సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. నగరంలోని రామలక్ష్మణ జంక్షన్ వద్ద ఉన్న క్రాంతి భవన్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. విముక్తి కోసం, రజాకార్ల, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఉందన్నారు. ప్రయివేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా మూడు దశాబ్దాలుగా ప్రజా పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై వామపక్ష నాయకులు ఉద్యమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిక్కాల గోవిందరావు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖరావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు ముడిదాన భాస్కరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ సూర్యనారాయణ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చుక్క రాము, రైతు సంఘం నాయకులు గుడ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పద్మావతి

తప్పలను చూసుకోవాలి

రణస్థలం రూరల్: ఓటర్ జాబితాలో తప్పులుంటే చూసుకుని సరిచేయాలని ఓటర్ల నమోదు అధికారి, కొవ్వాడ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.పద్మావతి అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నంబరు-7 ఎచ్చెర్ల నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్టోబరు 28 నుంచి ఈ నెల 9 వరకు వచ్చిన ఫారం-6,7,8 వివరాలపై చర్చించారు. సమావేశంలో ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, బాబా, కనకారావు, రమేష్, సింహాద్రి నాయుడు, జి.రామారావు, నాలుగు మండలాల తహశీల్దార్లు సనపల కిరణ్ కుమార్, జి.కె.శ్రీనివాసరావు, వేణుగోపాలరావు, ఎన్నికల డిటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కేన్సర్ రోగికి ఆర్థికసాయం

సంతబొమ్మాళి : మండలంలోని పాలతలగాంకు చెందిన కేన్సర్ రోగి ముద్ద లక్ష్మికు ఛారిటబుల్ ట్రస్టు తరుపున రూ.పది వేలు ఆర్థికసాయం మంగళవారం అందజేశారు. భవిష్యత్‌లో అవసరమైతే మరింత ఆర్థికసాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈ మేరకు ట్రస్టు సభ్యులకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేస్తున్న సభ్యులు

చీరలను పంపిణీ చేస్తున్న బోసుబాబు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మెళియాపుట్టి : మండలంలోని చాపర చర్చిలో పాస్టర్స్ కుటుంబ సభ్యులు ఐక్య క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మైనార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర సెక్రెటరీ డి.బోసుబాబు, జిల్లా పాస్టర్స్ అధ్యక్షులు కృపానందం పాల్గొని పలు సందేశాలు చేశారు. ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. 32 మంది పాస్టర్స్ కుటుంబాలకు సఫారీ డ్రెస్సులు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు ఎం.వి.జోసఫ్, సుక్కు, చంద్రపాల్, జానూ, కృపదానం, విచిత్ర, పడాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న రాజు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

70 ఏళ్ల వృద్ధురాలు తన 12 ఏళ్ల మనవడుతో పట్టణంలో భిక్షాటన చేస్తుంది. దీనిని వారికి దీన స్థితిని చూసి చూసి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు చలించిపోయారు. వెంటనే స్థానికంగా ఉన్న సీతయ్య ఫౌండేషన్‌కు మంగళవారం అప్పగించారు. వృద్ధురాలు తన మనవడు ఆకుల మహేష్ ఇచ్ఛాపురం మున్సిపాలిటీ కాశీవిశ్వనాథ ఆలయ ప్రాంగణంలో తమ పొట్టకూటి కోసం భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నారు. బాలుడు తండ్రి వ్యసనాలకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోవడం మానేశారు. బాలుడు తల్లి ఎటో వెళ్లిపోయింది. దీంతో పొట్టకూటి కోసం భిక్షాటన చేస్తున్నారు. బాలుడి వివరాలు సేకరించి భవిష్యత్ పాడవ్వకుండా మంచి మార్గంలో నడిపించేందుకు కృషి చేశారు. కార్యక్రమంలో దాసరి శేఖర్, కలియ గౌడో, నాగరాజు, సతీష్, రఘు, మాధవ్, దుద్దిష్టి, కాళి, జంగమ్మయ్య పాల్గొన్నారు.

ఫౌండేషన్‌కు అప్పగిస్తున్న రాజు

'గురజాడ'లో తృణధాన్యాల ప్రదర్శన

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

తృణధాన్యాల్లో సంపూర్ణ పోషక విలువలు కలిగి ఉంటాయని, వాటిని వినియోగించడం ద్వారా ఆరోగ్య వంతమైన జీవనం సాగించవచ్చని ఎన్‌సిసి కమాండింగ్ ఆఫీసర్ కన్నల్ ప్రసూన్‌కుమార్ పండా సూచించారు. నగర శివారుల్లోని మునసబుపేటలో ఉన్న గురజాడ కళాశాలలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ అనుబంధంతో, భాస్కర ప్రకృతి వ్యవసాయ రైతుల సేవా సంస్థ సౌజన్యంతో మంగళవారం తృణధాన్యాలపై ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను ఆయన లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. తృణధాన్యాలపై, చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ప్రజాపయోగమన్నారు. చిరుధాన్యాలతో సమతుల్య, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా

తృణధాన్యాల ప్రదర్శనను పరిశీలిస్తున్న కల్నల్

ఉంటామన్నారు. కార్యక్రమంలో గురజాడ విద్యా సంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు, కరస్పాండెంట్ అంబటి రంగారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు, గురజాడ విద్యా సంస్థల సంచాలకులు సంయుక్త, కళాశాల ఎన్‌సిసి అధికారులు కెప్టెన్ వంగా మహేష్, లెఫ్టినెంట్ వల్ల రేవతి పాల్గొన్నారు.

తెలుగు వెలుగులు విశ్వవ్యాప్తం కావాలి

మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

పలాస : తెలుగు వెలుగులు విశ్వవ్యాప్తం కావాలని మంత్రి ఆకాంక్షించారు. ఆంధ్రా సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యాన రాజరాజ నరేంద్రుల పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన రాజమండ్రిలో జనవరి 5,6,7 తేదీల్లో నిర్వహించనున్న రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభల పోస్టర్‌ను మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు జాతి సాహితీ, సాంస్కృతిక, ఆత్మ గౌరవం వైభవం విశ్వవ్యాప్తం కావాలని ఆకాంక్షించారు. జిల్లా ఆంధ్ర సారస్వత పరిషత్ సంచాలకులు లఖినాన రవికుమార్, డాక్టర్ గంజి ఏజ్రా, సంపతిరావు సౌమ్య, ఎల్.వెంకటాచలం, కట్టాపోర్థ సారథి, పైడి రాము, అనిల్‌రాజ్, బల్ల సుభాష్‌బాబు, కంచరాన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగానికి పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి- పలాస

పంచాయతీ నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని, నిధులు దుర్వినియోగానికి పాల్పడితే కఠినంగా చర్యలు ఉంటాయని డివిజనల్ పంచాయతీ విస్తరణాధికారి ఐ.వి.రమణ కార్యదర్శులకు హెచ్చరించారు. ఎంపిడిఒ కార్యాలయంలో పలాస, వజ్రపుకొత్తూరు మండలాల కార్యదర్శులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి పన్ను వసూళ్ళ వేగవంతం చేయాలని సూచించారు. పంచాయతీల్లో ఖర్చు చేసిన వాటికి బిల్లులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు.

మాట్లాడుతున్న రమణ

సమావేశంలో పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు పాల్గొన్నారు.

అంగన్వాడీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

పరిశీలిస్తున్న పిఒ శర్వాణి

వజ్రపుకొత్తూరు : మండలంలోని చినవంక పంచాయతీ గుల్లలపాడులో అంగన్వాడీ భవన నిర్మాణానికి కాశీబుగ్గ ఐసిడిఎస్ పిఒ డి.శార్వాణి మంగళవారం స్థల పరిశీలించారు. గ్రామానికి 16 ఏళ్ల కిందట అంగన్వాడీ కేంద్రం మంజూరైనా శాశ్వత భవనం లేక పాఠశాల ప్రాంగణంలోనే నడుస్తుంది. అంగన్వాడీ శాశ్వత భవన నిర్మాణానికి రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సిఫార్సు చేసి ఉన్నారని సచివాలయ కన్వీనర్ బగాది శ్రీకాంత్ పిఒ దృష్టికి తీసుకొచ్చారు. ఈమెతో పాటు సూపర్‌వైజర్ లత ఉన్నారు.

ఎంఇఒ తీరుపై పెదవివిరుపు

టెక్కలి: టెక్కలి ఎంఇఒ-1 దల్లి తులసీరావురెడ్డి వ్యవహారశైలిపై ఉపాధ్యాయులు పెదవి విరుస్తున్నారు. మహిళా ఉపాధ్యాయులపై ఆయన అనుచితవైఖరి సక్రమంగా లేదని ఉపాధ్యా యులు ఆరోపిస్తున్నారు. మండలంలోని హిందీ పండిట్ పి.ఈశ్వరరావుకి చెందిన నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరులో ఇబ్బందులకు గురిచేస్తున్నారనే వాదన ఉంది. ప్రధానోపాధ్యా యుల సమావేశంలో మహిళా ఉపాధ్యాయులను అవమానపరిచే విధంగా వ్యాఖ్యానాలు చేస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల సెలవుల మంజూరులో వారి భార్యలను తీసుకురావాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని పలువురు వాపోతున్నారు. గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులపై దురుసుగా ప్రవర్తించడం, అవమానించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. నాడు-నేడు పనుల్లో మంజూరైన నిధులు వెచ్చించడంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్లకు, హెచ్ఎంలకు మధ్య తగాదాలు సృష్టిస్తున్నారని వాపోతున్నారు. ఇంతవరకు ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయ సమావేశం నిర్వహించకపోవడం, పని సర్దుబాటు వ్యవహారంలో వ్యవహరించిన శైలి విచిత్రంగా ఉందని వాపోతున్నారు. దీనిపై సంబంధిత ఎంఇఒను వివరణ కోరగా, ఉన్నతస్థాయి అధికారుల సూచనల మేరకు నిబంధనలకు లోబడి విధులు నిర్వర్తిస్తున్నానని, ఎవ్వరినీ కించపరిచే విధంగా మాట్లాడలేదని, సంఘాలు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు.

నాగేశ్వరమ్మకు సన్మానం

కోటబొమ్మాళి: మండలంలోని గంగుపేట ఆశా కార్యకర్త నాగేశ్వరమ్మ ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని తిలారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మనీషా అన్నారు. తిలారు పిహెచ్‌సి కస్తూరిపాడు ఉపకేంద్రం పరిధిలోని గంగుపేట ఆశా కార్యకర్త నాగేశ్వరమ్మ మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ మేరకు సిబ్బంది ఆమెకు దుశ్శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ అధికారి వాన సురేష్‌కుమార్, ఇఒ శరత్‌చంద్ర, సుశీల, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

చలివేంద్రిలో పంటకోత ప్రయోగం

ప్రజాశక్తి- వీరఘట్టం

మండలంలోని చలివేంద్రిలో మంగళవారం ప్రకృతి పండించిన పంటకు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అమృతం ఆధ్వర్యంలో 5×5 విస్తీర్ణంలో పంటకోత ప్రయోగించగా 20 కిలోలు దిగుబడి వచ్చినట్లు ఆమె తెలిపారు. అలాగే రసాయన ఎరువులు ద్వారా పండించిన పంటకు 5×5 విస్తీర్ణంలో 13 1/2 కేజీలు కిలోలు దిగుబడి వచ్చిందని తెలిపారు. రైతులు వీటి తేడాను గుర్తించి ప్రకృతి సేంద్రియం ద్వారా పంటల సాగు చేయాలని రైతులకు సూచించారు. పొలం గట్లపై కూడా వివిధ రకాల పంటలు సాగు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునని రైతులకు సూచించారు. కార్యక్రమంలో డిపిఎం షణ్ముఖరావు, చంద్రబాబు, మండల యాంకర్ మారుతి సింహాచలం, విఎఎ సౌమ్య, మెంటర్ ఎ.మహేష్, రైతులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

విద్యార్థుల్లో ఇప్పటి నుంచే సేవాభావం కలిగి ఉండటం అభినందనీయమని బరిస్ సకల్య పాఠశాల ప్రిన్సిపాల్ కొమనాపల్లి విద్య అన్నారు. తమ విద్యార్థులు పరీక్షల సందర్భంలో వారి సమయాన్ని వెచ్చించి చిన్న చిన్న చేతులతో రూ.50 వేలు సేకరించారని తెలిపారు. ఈ నగదును విజయనగరం రాగ నేత్ర, అంగవైకల్యం విద్యార్థులకు, అనాథలకు ఉచితంగా విద్య, వసతి, భోజన కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ఈ మేరకు మంగళవారం విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. భవిష్యత్‌లో ఎన్నో మంచి పనులు చేస్తూ... ఆదర్శంగా నిలవాలన్నారు.

పరీక్షను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు

గణితంపై ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో విశాఖకు చెందిన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గీతం డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, మహిళా కళాశాల సంయుక్తంగా మంగళవారం గణితిపై టాలెంట్ టెస్టు మంగళవారం నిర్వహించారు. ఈ నెల 22న శ్రీనివాస రామానుజమ్ 136వ జయంతి సందర్భంగా ఈ టాలెంట్ టెస్టును నిర్వహించారు. 'మ్యాథమెటిక్స్ ఇన్ ఎవ్విరీ డే లైఫ్' - 'మ్యాథమెటిక్స్ ఛాలెంజెస్ ఇన్ ఎవరీ డే లైఫ్' అనే అంశాలపై టెస్టును నిర్వహించారు. ఈ పరీక్షను కళాశాల ప్రిన్సిపాల్ కె.సూర్యచంద్రరావు, గణితశాస్త్ర శాఖ అధిపతి వై.ప్రశాంతి, అధ్యాపకులు కె.నాగచంద్రిక, యు.కీర్తిక, గీతం కళాశాల మ్యాథమెటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలక్ష్మి జోగారావు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న గోవిందరావు

లోకేష్‌ను కలిసిన 'ఎంజిఆర్'

పాతపట్నం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర పాయికరావుపేట చేపడుతున్నారు. ఈ మేరకు పాతపట్నం నియోజకవర్గ టిడిపి నాయకులు, సామాజిక వేత్త మామిడి గోవిందరావు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడుతో మంగళవారం కలిశారు. ఈ మేరకు పుష్పగుచ్ఛం అందజేశారు.

అన్నదానంలో పాల్గొన్న యాత్రికులు

దిమ్మిడిజోలలో అన్నదానం

నందిగాం : మండలంలోని దిమ్మిడిజోలలో కార్తీకమాస ముగింపు సందర్భంగా గ్రామస్తులు మంగళవారం అన్నదానం నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి యాత్రికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సలాన కృష్ణారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎన్నికైన మహిళా అధ్యక్షులు

బిజెపి మండల మహిళా మోర్చా అధ్యక్ష ఎన్నిక

రణస్థలం రూరల్: ఎచ్చెర్ల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ మండల మహిళా మోర్చా అధ్యక్షులను అసెంబ్లీ కన్వీనర్ నడుకుదిటి రజని సమక్షంలో విజయనగరం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు జి.శాంతి అధ్యక్షతన మంగళవారం ఎన్ఇఆర్ క్యాంప్ కార్యాలయం వద్ద ఎన్నుకున్నారు. రణస్థలం మండల మహిళా మోర్చా అధ్యక్షులుగా గురాల కరుణమ్మ, లావేరు మండలానికి తార అంకమ్మ, జి.సిగడాం మండలానికి కొమరపురి రాజుమ్మలను ఎన్నుకు న్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పి.వి.రత్నం, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కొంగరాపు నాగమణి, సౌమ్య, ఉపాధ్యక్షులు కన్నాంబ, ఎస్‌సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీసాల దేముడమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న భాస్కరరావు

సిఎం పర్యటనకు తరలిరావాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఈ నెల 14న పలాస ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపట్టనున్న కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, పల్లివూరు సర్పంచ్ మామిడి భాస్కరరావు కోరారు. సచివలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలాసలో నూతనంగా నిర్మించిన 200 పడకల కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సుజలధార తాగునీటి పథకం ప్రారంభోత్సవానికి వస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఉపేంద్ర, పోలీస్ హౌసింగ్ డైరెక్టర్ ప్రతినిధి గురుప్రసాద్ పాల్గొన్నారు.

కాశీబుగ్గ సిఐ బాధ్యతల స్వీకరణ

నవీన్ కుమార్

పలాస : కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో సిఐగా డి.నవీన్ కుమార్‌ను నియమిస్తూ విశాఖ రేంజ్ డిఐజి హరికృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో సిఐగా పని చేసిన శ్రీనివాసరావుకు విఆర్ పెట్టడంతో కొంతకాలం రూరల్ సిఐ శంకరరావు ఇన్‌ఛార్జి సిఐకి బాధ్యతలు అప్పగించారు. నవీన్ కుమార్ రాకతో కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌కు శాశ్వత సిఐ నియామకం జరిగింది.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

ప్రజాశకిత- పలాస

పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. మున్సిపాలిటీలో ఇందిరాకాలనీ, అంబుసోలి గ్రామాల్లో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.15 లక్షలతో తాగునీటి పైపులైన్ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. అలాగే మున్సిపాలిటీలోని నెహ్రూ పార్కును సుందరికరణ దిశగా చేపడుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కమిషనర్ నాగేంద్రకుమార్, వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, దోరా బుజ్జి,కౌన్సిలర్ శంకర్ పండా, సన్నపల యుగంధర్ పాల్గొన్నారు. సింహాచలం, డబ్బీరు భవాని, మార్పు

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్ గిరిబాబు